www.mb9news.in
R.NO : TS-11-0011054
# మన భద్రాద్రి న్యూస్
మన అక్షరం ....... ప్రజల ఆయుధం
డిజిటల్ తెలుగు దినపత్రిక
మంగళవారం 12, ఆగష్టు 2025

## ఆర్మీ తీరుపై సుప్రీం కోర్టు ఫైర్..!


2 లో..

# దేశ స్థాయిలో తెలంగాణ గౌరవం నిలబెట్టాలి..!

**- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**


2 లో..




**హైదరాబాద్, మన భద్రాద్రి బ్యూరో, ఆగస్టు 11**

తెలంగాణ గౌరవాన్ని దేశ స్థాయిలో నిలబెట్టేందుకు యువత కృషి చేయాలని డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. రాష్ట్రానికి బలమైన మానవ వనరులు అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్‌తో కలిసి భట్టి విక్రమార్క పాల్గొన్నారు. సివిల్స్ - 2025 మెయిన్స్ కు ఎంపికైన 178 మంది అభ్యర్థులకు రూ.1 లక్ష ఆర్థిక సహాయం చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా సివిల్స్ - 2024 విజేతలకు సన్మాన కార్యక్రమం కూడా జరిగింది.

## బ్యాంక్ అంకౌట్స్‌లో మినిమం బ్యాలెన్స్ మెయింటెనెన్స్

- ఆర్బీఐ గవర్నర్ కీలక వ్యాఖ్యలు



2 లో..

## దరఖాస్తులు తప్పితే దమ్మిడీ ఇచ్చింది లేదు..!

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ట్వీట్ వైరల్..!


2 లో..

## గొప్ప ఆశయంతో ఆ స్కీమ్‌ను కొనసాగిస్తున్నాం

- మంత్రి పొన్నం ఆసక్తికర వ్యాఖ్యలు


2 లో..

# ఆర్మీ తీరుపై సుప్రీం కోర్టు ఫైర్..!



**న్యూఢిల్లీ, మన భద్రాద్రి వెబ్ డెస్క్, ఆగస్టు 11**
ఇండియన్ ఆర్మీ తీరుపై సోమవారం దేశ సర్వోన్నత న్యాయ స్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. భారత సైన్యంలోని జడ్జి అడ్వొకేట్ జనరల్ (లీగల్) బ్రాంచి పోస్టుల్లో నియామకాల కోసం అనుసరిస్తున్న 2:1 రిజర్వేషన్ నిష్పత్తి విధానం సరికాదని, దాన్ని అమలు చేయకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.మహిళలపై పరిమితి పెట్టి ఖాళీ పోస్టులను పురుషులకు రిజర్వ్ చేయకూడదని తేల్చిచెప్పింది. లింగ తటస్థతకు నిజమైన అర్థం.. స్త్రీ, పురుష భేదం లేకుండా అత్యంత ప్రతిభావంతులైన అభ్యర్థులను ఎంపిక చేయడమేనని పేర్కొంది. ఇకపై సమానత్వ పద్ధతిలోనే నియామకాలు చేపట్టాలి..సైన్యంలోని జడ్జి అడ్వొకేట్ జనరల్ లీగల్ పోస్టుల కోసం జరిగిన పరీక్షల్లో అఫ్నూర్ కౌర్, ఆస్థ త్యాగి అనే మహిళా అధికారులు వరుసగా 4, 5వ ర్యాంకులు సాధించారు. వీరికి మెరిట్ ఎక్కువగా ఉన్నప్పటికీ.. మహిళల కోటాల్లో ఖాళీలు లేవంటూ విధుల్లోకి తీసుకోలేదు. ఈక్రమంలో వారు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. న్యాయస్థానం వీరి పిటిషన్‌పై గతంలో విచారణ జరిపి అప్పుడు తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా సుప్రీం ధర్మాసనం ఈ అంశంపై తీర్పు వెలువరించిన.. లింగ తటస్థతకు నిజమైన అర్థం.. స్త్రీ, పురుష భేదం లేకుండా అత్యంత ప్రతిభావంతులైన అభ్యర్థులను ఎంపిక చేయడమేనని దేశ సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. ఆర్మీ ఉన్నతాధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేసింది. సైన్యంలోని జడ్జి అడ్వొకేట్ జనరల్ లీగల్ పోస్టుల విభాగంలో పురుషులకు 6.. మహిళలకు 3 పోస్టులు కేటాయించాలని నిష్పత్తి పెట్టడం ఏకపక్ష నిర్ణయంగా తెలిపింది. ఇలా మహిళలకు సీట్లను పరిమితం చేయడం సమానత్వ హక్కును ఉల్లంఘించడమే అవుతుంది. మహిళలపై పరిమితి పెట్టి.. ఖాళీ పోస్టులను పురుషులకు రిజర్వ్ చేయడం సమంజసం కాదని వెల్లడించింది. ఈ విధానాలను అనుసరిస్తే ఏ దేశం భద్రంగా ఉండబోదని ధర్మాసనం అభిప్రాయపడింది. ఎంపిక ప్రక్రియలో భాగంగా స్త్రీ, పురుష అభ్యర్థుల మెరిట్ జాబితాను బహిర్గతం చేయాలని సూచించింది. ఇకపై సమానత్వ పద్ధతిలోనే నియామకాలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. తాము సైన్యంపై తమ సొంత అభిరుచులను విధించడం లేదని, రాజ్యాంగం, చట్టం ఆదేశాన్ని అమలు చేస్తున్నట్లు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

# దరఖాస్తులు తప్పితే దమ్మిడీ ఇచ్చింది లేదు..!

**హైదరాబాద్, మన భద్రాద్రి బ్యూరో, ఆగస్టు 11**
'రైతు బీమా' పథకం పునరుద్ధరణకు గడువు దగ్గరపడింది. 2024-25 బీమా గడువు ఆగష్టు 13తో ముగుస్తుండగా.. 2025-26కి ప్రీమియం చెల్లిస్తే ఈ నెల 14 నుంచి కొత్త పాలసీ అమల్లోకి వస్తుంది. రైతు బీమా పథకంలో చేరే రైతులు స్వీయ ధ్రువీకరణ (సెల్ఫ్ డిక్లరేషన్) తప్పనిసరిగా ఇవ్వాల్సి ఉంది. రైతులు తమతో పాటు నామినీకి చెందిన ఆధార్ కార్డు, పట్టా పుస్తకం దరఖాస్తుకు జతచేసి స్వయంగా వ్యవసాయ శాఖ అధికారులకు ఇవ్వాలి. అర్జీలకు మరో మూడు రోజులే గడువు ఉండడంతో.. రైతులు తమ పనులు మానుకుని అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ప్రభుత్వంపై కౌంటర్ వేశారు. కాంగ్రెస్ పాలనలో పథకాల కోసం ప్రజలు పదే పదే దరఖాస్తు చేసుకోవడానికే సరిపోతుందని, ఒక్క పథకమూ అమలు కావడం లేదన్నారు.

'తిక్కలోడు తిరనాళ్లకు పోతే ఎక్కా, దిగా సరిపోయిందని.. అసమర్థ, అవివేక కాంగ్రెస్ పాలనలో పథకాల కోసం ప్రజలు పదే పదే దరఖాస్తు చేసుకోవడానికే సరిపోతుంది తప్ప ఒక్క పథకమూ నిర్దిష్టంగా అమలు కావడం లేదు. భూమిని నమ్ముకున్న రైతు ఏ కారణం చేత మరణించినా రూ.5 లక్షలు ఆ కుటుంబానికి అందించే రైతుబీమా పథకం 2018 నుండి కేసీఆర్ గారి ప్రభుత్వం అమలుచేస్తూ వస్తున్నది. పథకం ప్రారంభించినప్పటి నుండి 2023 డిసెంబర్ వరకు 1,11,320 రైతు కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున రూ.5,566 కోట్ల పరిహారం అందించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుబీమా ప్రీమియం చెల్లించకుండా జాప్యం చేయడం మూలంగా వేలాది మంది రైతు కుటుంబాలు బీమా సాయం కోసం ఎదురు చూస్తున్నాయి. ప్రతి ఏటా ఆగస్టు 14తో రైతుబీమా ప్రీమియం గడువు ముగుస్తుంది. దీంతో ప్రభుత్వం ఎల్ఐసీకి ప్రీమియం చెల్లించి రెన్యువల్ చేయడం ఆనవాయితీ. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం గడువు దగ్గరకు వచ్చిన తర్వాత రైతుబీమా కోసం రైతు స్వయంగా స్వీయ ధ్రువీకరణ (సెల్ఫ్ డిక్లరేషన్) పత్రం అందజేయాలని, తనతో పాటు నామినీ పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు అందజేయాలని నిబంధన పెట్టారు' అని కేటీఆర్ మండిపడ్డారు. రైతుబీమా రెన్యువల్‌కు కేవలం మూడు రోజుల గడువు మాత్రమే ఉన్నది. ప్రస్తుతం వ్యవసాయ పనులు జోరుగా నడుస్తున్నాయి. ఎరువులు దొరక్క రైతులు చెప్పులు, బుక్కులు లైన్లో పెట్టి పడిగాపులు కాస్తున్నారు. ఇలాంటి కీలక సమయంలో రైతుబీమాకు తిరిగి స్వయంగా రైతులు దరఖాస్తు చేయాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పడం మూర▯త్వం. గతంలో చేసినట్లే రైతుబీమా రెన్యువల్ చేయాలి. దరఖాస్తు పేరుతో రైతులను ఇబ్బంది పెట్టవద్దని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తున్నది. కాంగ్రెస్ పాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారింది. ప్రతిపక్షాలు, ప్రజలు, రైతులు, ఉద్యోగులు, విద్యార్థులు, నిరుద్యోగులు.. ఎవరి మీద విసురుతారో తెలియని పరిస్థితి నెలకొంది. దండగమారి కాంగ్రెస్ పాలనలో దరఖాస్తులు తప్పితే సామాన్యులకు ఈ సర్కారు దమ్మిడీ విదిల్చింది లేదు. బోగస్ మాటలు, బ్రోకర్ వేషాలు తప్ప 20 నెలల కాంగ్రెస్ పాలనలో సామాన్యులకు, తెలంగాణకు ఒరిగిందేమీ లేదు. జాగో తెలంగాణ జాగో' అంటూ కేటీఆర్ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.

# బ్యాంక్ అంకౌట్స్‌లో మినిమం బ్యాలెన్స్ మెయింటెనెన్స్

**న్యూఢిల్లీ, మన భద్రాద్రి వెబ్ డెస్క్, ఆగస్టు 11**
బ్యాంక్ అకౌంట్స్ లో మినిమం బ్యాలెన్స్ మెయింటెనెన్స్ పై ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ఐసీఐసీఐ బ్యాంక్ సేవింగ్స్ అకౌంట్ మినిమం బ్యాలెన్స్ ను రూ.10 వేల నుంచి రూ.50 వేలకు పెంచిన విషయం తెలిసిందే. ఆగస్టు 1 తర్వాత బ్యాంక్ అకౌంట్ తీసుకునేవారికి ఈ నియమం వర్తిస్తుందని తెలిపింది. మెట్రో, అర్బన్ ప్రాంతాల్లో ఖాతాదారులు రూ.50 వేలు మినిమం బ్యాలెన్స్ ఉంచాల్సిందేనని తెలిపింది. దీంతో షాకవ్వడం ఆ బ్యాంకు ఖాతాదారులు వంతైంది.తాజాగా మినిమం బ్యాలెన్స్ పై కామెంట్ చేసిన సంజయ్ మల్హోత్రా.. అది పూర్తిగా బ్యాంకుల నిర్ణయమని తెలిపారు. మినిమం బ్యాలెన్సులపై ఆర్బీఐ నియమ, నిబంధనలు ఉండవని స్పష్టం చేశారు. కొన్ని బ్యాంకులు రూ.10 వేలు ఉంచితే, మరికొన్ని బ్యాంకులు రూ.2000 ఉంచుతాయని, మరికొన్ని బ్యాంకులైతే మినిమం బ్యాలెన్స్ ఉండాలన్న కండీషన్నే ఎత్తివేశాయన్నారు. ఏదేమైనా ఐసీఐసీఐ తాజాగా తీసుకున్న నిర్ణయంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.




# దేశ స్థాయిలో తెలంగాణ గౌరవం నిలబెట్టాలి..!




మొదటి పేజీ తరువాయి
ఈ సందర్భంగా మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐఏఎస్ అధికారుల సేవలు సమాజాభివృద్ధికి ఉపయోగపడాలని సూచించారు. తెలంగాణ నుంచి అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు మెయిన్స్‌లో విజయం సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన సహాయం అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. "నిబద్ధతతో పనిచేసే వ్యక్తులు చరిత్రలో నిలుస్తారు. అధికారులు చిత్తశుద్ధితో పని చేస్తేనే ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరతాయి. పేదల జీవితాల్లో మార్పులకు కారణమవుతేనే మన జీవితానికి సార్థకత ఉంటుంది. మీ ముందున్న ప్రతి సవాల్ సమాజాభివృద్ధి కోసం ఉండాలి" అని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.

# గొప్ప ఆశయంతో ఆ స్కీమ్‌ను కొనసాగిస్తున్నాం

**హైదరాబాద్, మన భద్రాద్రి బ్యూరో, ఆగస్టు 11**
ప్రజాభవన్ లో సింగరేణి ఆధ్వర్యంలో మెయిన్స్‌కు ఎంపికైన 180 మందికి రూ.లక్ష చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొని మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సివిల్స్‌కు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఎంతో కొంత సాయం చేస్తే వారు లక్ష్యం సాధించేందుకు ఉపయోగపడుతుందని ఆలోచన చేసినట్లు చెప్పారు. సివిల్స్ సాధించేందుకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అన్నివిధాలా సహకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అభ్యర్థులకు మనో ధైర్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వరుసగా రెండో సంవత్సరం ఈ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. మెయిన్స్‌కు ఎంపికైన 180 మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున అందిస్తున్నామన్నారు.
ఇంటర్వ్యూకు ఎంపికైన వారికి సైతం లక్ష ఆర్థిక సాయం, ఢిల్లీలో వసతులు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. మొదటి సంవత్సరం 148 మందికి ఆర్థిక సహాయం అందించగా పది మంది సివిల్ సర్వీసెస్‌కు ఎంపికయ్యారని వివరించారు. రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకం గొప్ప ఆశయంతో కొనసాగిస్తున్నామని.. ఈ పథకం సహాయంతో సివిల్స్‌లో విజయం సాధించి, పరిపాలన విభాగంలో అంకిత భావంతో పనిచేయాలని కోరారు.

ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ.. సివిల్స్‌కు ఎంపికైన తర్వాత కూడా ఉన్నత స్థాయికి చేరుకునేందుకు నిత్యం శ్రమించాలని పిలుపునిచ్చారు. సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ.. పేద ఇంటి పిల్లలు కూడా సివిల్స్‌లో విజయం సాధించాలనే ఉద్దేశంతో సీఎం, డిప్యూటీ సీఎం మార్గనిర్దేశంలో ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు.



# విద్యాభివృద్ధికి నేను సైతం చేయూత

- అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ భాగస్వామ్యమవ్వాలి
- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ





**అన్నపురెడ్డిపల్లి, మన భద్రాద్రి బ్యూరో, ఆగస్టు 11**
అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ నియోజకవర్గంలోని విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. విద్యాభివృద్ధికి నేను సైతం చేయూత కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు అవసరమైన విద్యా సామాగ్రి ఉచితంగా అందిచాలని, సామాజిక సేవ పట్ల ఆసక్తి ఉన్న వారి ద్వారా పలు పాఠశాలల విద్యార్థులకు ఇప్పటికే విద్యాసామాగ్రిని అందజేశారు. సోమవారం అన్నపురెడ్డిపల్లి మండలం, ఎర్రగుంట గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి కమధాని సుధీర్ 1000 నోట్ పుస్తకాలను ఉచితంగా అందించారు. ఆ పుస్తకాలను పట్వారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్ పాఠశాలల విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, దమ్మపేట మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, ఎంఈఓ కీసరి లక్ష్మీ, అశ్వారావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి, రెడ్డిమళ్ల వెంకటేశ్వరరావు, కూరం అర్జున్, బొల్లికొండ నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారె

- 38 మంది లబ్ధిదారులకు 13 లక్షల 15 వేల విలువైన చెక్కుల పంపిణీ



**అశ్వారావుపేట, మన భద్రాద్రి బ్యూరో, ఆగస్టు 11**
అశ్వారావుపేట నియోజకవర్గంలో ప్రజల సంక్షేమం పట్ల అంకితభావంతో ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తమ సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయనిధి కింద లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందజేశారు. సోమవారం నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఎంపికైన 38 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 13 లక్షల 15 వేల విలువైన చెక్కులను ఎమ్మెల్యే గారు స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజల అవసరాలు తీర్చడంలో ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు అర్హులైన వారికి ప్రభుత్వం అందించే సహాయం చేరేలా ఎల్లప్పుడు కృషి చేస్తున్నానని పేర్కొన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కోరం

**ఇల్లందు, మన భద్రాద్రి న్యూస్, ఆగస్టు 11**



ఇల్లందు మండలం మాణిక్యారం గ్రామపంచాయితి ఓంపుగూడెం గ్రామంకు చెందిన పర్శిక సంతోష్ గత కొద్ధి రోజుల క్రితం ఆనారోగ్యంతో మరణించగా సోమవారం వారి దశ దిన కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి అండగా ఉంటానని హమి ఇచ్చిన ఇల్లందు నియోజకవర్గం శాసన సభ్యులు కోరం కనకయ్య వారి వెంట పాల్గోన్న ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు. వారితో పాటు ఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపిపి మండల రాము, సొసైటి చైర్మెన్ మెట్ల క్రిష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు పులి సైదులు, నాయకులు పూనెం సురేందర్, బండి ఆనంద్, కాకటి భార్గవ్, ఈసం లక్ష్మణ్, చెన్నూరి శ్రీను, మోకాళ్ళ వెంకటమ్మ, బానోత్ శారద, కల్తి పద్మ, పాయం లలిత, బొల్లి రామారావు, ప్రసన్న కుమార్, నాగార్జున్, పడిగ సంపత్, కుందన క్రిష్ణ, బొర్రా రమేష్, బానోత్ రాంబాబు, సుర్నపాక బాబు, సుర్నపాక వెంకటేష్, గుమ్మడి జగ్గరావు, హరినాథ్, తదితరులు పాల్గోన్నారు.

## పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే కోరం

**ఇల్లందు, మన భద్రాద్రి న్యూస్, ఆగస్టు 11**



ఇల్లందు మండల పర్యటనలో భాగంగా అభివృద్ధి పనుల శంకుస్థాపన నిమిత్తం మర్రిగూడెం వెళ్ళిన ఎమ్మెల్యే కోరం కనకయ్య తిరుగు ప్రయాణంలో కొమరారం జిల్లా పరిషత్ ఫాఠశాలను ఆకస్మిక తనిఖి చేశారు. పిల్లలకు పెట్టే భోజనం వివరాలు, భియ్యం, కూరగాయల నాణ్యతను పరిశిలించి విధ్యార్ధులతో ముచ్చటించి, పిల్లల హాజరు పట్టిక పరిశిలించి, పాఠశాల అవరణం పరిశుభ్రంగా ఉంచాలని ప్రధానోపాధ్యయుడిని ఆదేశించారు.

## ప్రభుత్వ పాఠశాలలో జాతీయ నులిపురుగుల దినోత్సవం



**మణుగూరు, మన భద్రాద్రి న్యూస్, ఆగస్టు 11**
జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని కూనవరం ప్రాథమికోన్నత పాఠశాల లో సోమవారం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు షేక్ మీరా హుస్సేన్ జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ప్రాథమికోన్నత పాఠశాల కూనవరం విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. ప్రజలకు ఆరోగ్యం పై అవగాహన పెంచుటలో ప్రతి ఒక్క పౌరుడుపాల్గొనాలన్నారు.విద్యార్థినీ విద్యార్థులు నులిపురుగులను నివారించడం కోసం తెలంగాణ ఆరోగ్య శాఖ వారిచే పంపిణీ చేయబడుతున్న ఆల్బెండాస్ మాత్రలు తీసుకోవాలన్నారు. నులిపురుగుల నివారణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు హెల్త్ సిబ్బంది ఆల్బెండాస్ మాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో ఎం .ఎల్. హెచ్. పి. సూత్రపు వెంకటలక్ష్మి, టీచర్స్ సారయ్య, రుక్మిణి ,సరిత, రఘుమోహన్రావు రేగా జయలక్ష్మి, అనిత ,మరియు ఏ.ఎన్.ఎం లక్ష్మి ఆశా వర్కర్ నర్సులమ్మ, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన యురియా విక్రయ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం

**ఇల్లందు, మన భద్రాద్రి న్యూస్, ఆగస్టు 11**
ఇల్లందు మండలం రెపల్లెవాడ గ్రామ పంచాయితి పరిధిలో రైతుల సౌకర్యార్ధం సహకార సంఘం వారి అధ్వర్యంలో ఎర్పాటు చేసిన నూతన యురియా విక్రయ కేంద్రం ను ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య యూరియా కొరకు రైతుల రద్దీ దృష్ట్యా మండలంలో మూడవ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రైతులు తక్కువ మొత్తంలో యూరియా వాడి సేంద్రీయ వ్యవసాయంపై దృష్టి సారించాలి. రైతులందరికీ సరిపడే యూరియా అందుబాటులో ఉంది తప్పుడు ప్రచారం చేసే నేతల మాటలు నమ్మకండి రైతులకు రుణమాఫీ చేశాం రైతు భరోసా ఇస్తున్నాం రైతుల కోసం ప్రజా ప్రభుత్వం అహర్నిశలు పనిచేస్తుంది. అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పాల్గోన్న ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు వారితో పాటు ఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపిపి మండల రాము, సొసైటి చైర్మెన్ మెట్ల క్రిష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు పులి సైదులు, నాయకులు పూనెం సురేందర్, తాటి భిక్షం, మూతి క్రిష్ణ, బండి ఆనంద్, కాకటి భార్గవ్, ఈసం లక్ష్మణ్, పూనెం శ్రీ రాములు, మోకాళ్ళ వెంకటమ్మ, బానోత్ శారద, కల్తి పద్మ, పాయం లలిత, బొల్లి రామారావు, ధనుంజయ్, ప్రసన్న కుమార్, నాగార్జున్, కునుసోత్ రాము తదితరులు పాల్గోన్నారు.



# రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న మోధీ సర్కార్



**గుండాల, మన భద్రాద్రి న్యూస్, ఆగస్టు 11**

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒత్తిడికి తలొగ్గి కేంద్రంలోని నరేంద్ర మోధీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని మండల కేంద్రంలో సోమవారం అఖిలపక్షం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గుండాల మాజీ సర్పంచ్ కోరం సీతారాములు మాట్లాడుతూ.. నరేంద్ర మోధీ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ, నల్ల చట్టాలను రద్దు చేసినట్టు నటిస్తూ, రైతులను వెనుక నుండి వెన్నుపోటు పొడుస్తుందని ఆయన ఆరోపించారు. ట్రంప్ విధిస్తున్న సుంకాలకు మద్దతిస్తూ ఆ పన్నుల ద్వారా రైతులపై పెనుభారం పడుతున్నా మోధీ ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతాంగ వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నందుకు ఆగస్టు 13 న జిల్లా కమిటీల పిలుపు మేరకు ప్రతి మండల కేంద్రంలో అఖిలపక్షం, ఆ పార్టీల అనుబంధం సంఘాల కార్యకర్తలతో నిరసన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. రైతు పక్షాన జరిగే ఈ కార్యక్రమానికి రైతాంగం తరలిరావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి నరేష్, మాస్ లైన్ మండల కార్యదర్శి కొమరం శాంతయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్, సిపిఐ సహాయ కార్యదర్శి గడ్డం శ్రీను, న్యూడెమోక్రసీ నాయకులు వై వెంకన్న, మానాల ఉపేందర్, ఈసం కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు గడ్డం వీరన్న, కాంగ్రెస్ నాయకులు వాంకుడోత్ రమేష్, మాస్ లైన్ నాయకులు తెల్లం రాజు, పూనెం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓసి ఫోర్ లో ప్రమాదం...

**-దుర్గ ఓబి కంపెనీలో రక్షణ చర్యలు శూన్యం**

**-వై రాంగోపాల్**



**మణుగూరు, మన భద్రాద్రి న్యూస్, ఆగస్టు 11**

దుర్గా ఓబీ కంపెనీలో ఎన్నిసార్లు చెప్పినా రక్షణ చర్యలు శూన్యం. కార్మికుల ప్రాణలతో చెలగాటం వాడుతున్నారని ఎఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ వై రాంగోపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మణుగూరు ఏరియా ఓసి 4 లో పనిచేస్తున్న దుర్గా ఓబీ కంపెనీలో సాన్యో వాహనం లోడుతో వెళ్తూ బ్రేకులు ఫెయిల్ కావడం వలన ప్రమాదం జరిగిందన్నారు. ఈ ప్రమాదంలో గాయపడ్డ దినేష్ కుమార్ సాన్యో ఆపరేటర్ ను స్థానిక సింగరేణి ఏరియా హాస్పిటల్ కి తరలించారు. ఈ విషయం తెలుసుకున్న ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వై రాంగోపాల్ బాధితుని పరామర్శించి ప్రమాదం గురించి కారణాలు అడిగి తెలుసుకున్నారు. దుర్గా ఓబీ కంపెనీలో రక్షణ ప్రమాణాలు పాటించడం లేదన్నారు గతంలో అనేక ప్రమాదాలు ఓసి 4 లోని దుర్గా కంపెనీ లోనే జరిగాయని అన్నారు. ఈ మధ్యనే జరిగిన ప్రమాదంలో కార్మికులు తీవ్ర గాయాలపాలై కోలుకోలేని స్థితిలో బాధపడుతున్నారని ఎన్నిసార్లు చెప్పినా రక్షాణ ప్రమాణాలు పాటించడం లేదన్నారు. లోడుతో వెళ్తున్న సాన్యో వాహనం బ్రేకులు ఫెయిల్ కావడం మామూలు విషయం కాదన్నారు. దుర్గా ఓబి కంపెనీ యాజమాన్యం వాహనాలు కండిషన్ లో ఉంచకుండా కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ం

# బానోత్ భద్రి పార్థివ దేహానికి ఎమ్మెల్యే కోరం నివాళి

**ఇల్లందు, మన భద్రాద్రి న్యూస్, ఆగస్టు 11**



ఇల్లందు మండలం బోయితండా గ్రామ పంచాయితి సర్వేతండా గ్రామంకు చెందిన కాంగ్రెస్ నాయకులు బానోత్ రమేష్ మాతృమూర్తి బానోత్ భద్రి ఆకస్మికంగా మరణించడంతో ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రి నందు వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చిన ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యులు కోరం కనకయ్య మరియు ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు. ఈ కార్యక్రమంలోఇల్లందు మండల మాజీ వైస్ ఎంపిపి మండల రాము,ఈసం లక్ష్మణ్,సప్పిడి ప్రవిణ్,బండి ఆనంద్ ,రమేష్,బానోత్ జగదీష్,తారాచంద్ తదితరులు ఉన్నారు.

# ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

**-ఎమ్మెల్యే కోరం**




**టేకులపల్లి, మన భద్రాద్రి న్యూస్, ఆగస్టు 11**

జాతీయ నులిపురుగుల నివారణ దినం సందర్భంగా సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ నేతృత్వంలోని వైద్య సిబ్బంది టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా పిల్లలకు నులిపురుగుల నివారణ కొరకు ఆల్బెండజోల్ అనే మాత్రను పిల్లలకు నోటి ద్వారా మింగించడం జరిగింది. ఈ సందర్భంగా పిల్లలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత ప్రతీ ఒక్కరూ పాటించినట్లయితే చాలా వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చని కాబట్టి పిల్లలందరూ స్కూల్ పరిసరాలు మరియు ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదేవిధంగా పిల్లల పొట్టలో నులిపురుగులు ఉండడంవల్ల రక్తహీనత వయసుకు తగ్గ ఎదుగుదల లేకపోవడం మగత అలసట తరచూ వ్యాధుల బారిన పడటం తద్వారా చదువుల్లో ఆటల్లో వెనుకబడిపోవడం వంటి లక్షణాలు ఉంటాయి కాబట్టి తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న నులి పురుగుల నివారణ టాబ్లెట్లను సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయసు పిల్లలు అందరూ తప్పనిసరిగా మింగాలని ఈ సందర్భంగా పిల్లలకు, పిల్లల తల్లిదండ్రులకు సూచించారు. నులి పురుగుల నివారణకు తినేటప్పుడు, త్రాగేటప్పుడు, మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత చేతులు పరిశుభ్రం చేసుకోవాలని ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డిని ఉపయోగించుకోవాలని, పండ్లు, కూరగాయలు పరిశుభ్రంగా కడిగిన తర్వాత మాత్రమే ఉపయోగించుకోవాలని పిల్లలకు ఆరోగ్య విద్యా బోధన చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి కందుల దినేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు, ఉపాధ్యాయులు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, సూపర్వైజర్ గుజ్జ విజయ, నాగుబండి వెంకటేశ్వర్లు, కోరం సురేందర్, ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీ లాల్ నాయక్, పెద్దలు రెడ్యానాయక్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి తుమ్మల

**మణుగూరు, మన భద్రాద్రి న్యూస్, ఆగస్టు 11**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. అయోధ్య కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సోమవారం పరామర్శించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, జిల్లా సమితి సభ్యులు జంగం మోహన్ రావు, మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, మండల కార్యదర్శి జక్కుల రాజబాబు, మాజీ ఎంపీపీ ఎడారి రమేష్, సర్పంచ్ బాడిస సతీష్ నోముల రవి, కొత్తపల్లి సీతారాములు, కణితి సత్యనారాయణ, రంజిత్, సుధాకర్ పాల్గొన్నారు.



# మండలంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య విస్తృత పర్యటన

**ఇల్లందు, మన భద్రాద్రి న్యూస్, ఆగస్టు 11**

ఎమ్మెల్యే కోరం కనకయ్య ఇల్లందు మండల పర్యటనలో భాగంగా బొజ్జాయిగూడెం, ఒడ్డుగూడెం, చల్ల సముద్రం, మర్రిగూడెం, మాణిక్యారం గ్రామాలలో ఆర్.డబ్ల్యు.ఎస్ మిషన్ భగీరథ పథకం క్రింద ఒక కోటి ముప్పై ఏడు లక్షల రుపాయల వ్యయంతో ప్రజల సౌకర్యార్థం నూతనంగా నిర్మించే వాటర్ ట్యాంకుల నిర్మాణానికి భూమి పూజ చేసి, ట్యాంకుల నిర్మాణానికి భూమి ధానంగా ఇచ్చిన స్థానికులను గ్రామ ప్రజలతో కలిసి సన్మానించిన ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యులు కోరం కనకయ్య. వారి వెంట పాల్గోన్న ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపిపి మండల రాము,సొసైటి చైర్మెన్ మెట్ల క్రిష్ణ,మండల పార్టీ అధ్యక్షుడు పులి సైదులు,నాయకులు పూనెం సురేందర్,తాటి భిక్షం,మూతి క్రిష్ణ,బండి ఆనంద్,కాకటి భార్గవ్,ఈసం లక్ష్మణ్,మాడుగుల సాంబ మూర్తి,బోళ్ళ సూర్యం,చెన్నూరి శ్రీను,కుంజా వసంతరావు,పూనెం శ్రీ రాములు,మోకాళ్ళ వెంకటమ్మ,బానోత్ శారద,కల్తి పద్మ,పాయం లలిత,బొల్లి రామారావు,ధనుంజయ్,ప్రసన్న కుమార్, నాగార్జున్,సప్పిడి ప్రవిణ్,దండుగుల శీవ,పడిగ సంపత్,సూర్నపాక బాబు,సూర్నపాక వెంకటేష్,గుమ్మడి జగ్గారావు,బింగి క్రిష్ణ తదితరులు పాల్గోన్నారు.



# సెలవులకు ఊరెళ్తున్నారా.. జరభద్రం...!

**- ఇంట్లకు తాళాలు వేసి దూర ప్రయాణాలు చేసేవారు పోలీస్ వారికి సమాచారం అందించండి**
**- ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**



**కొత్తగూడెం, మన భద్రాద్రి బ్యూరో, ఆగస్టు 11**
వరుసగా సెలవులు రావడంతో చాలా మంది దూర ప్రయాణాలు చేస్తారు.ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఇంటిని వదిలి దూర ప్రయాణాలు చేసే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు. ఈ నెల 15, 16 మరియు 17 తారీఖులలో వరుస సెలవుల దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, జిల్లా ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠా మన జిల్లా పరిసర ప్రాంతాల్లో సంచరిస్తున్నట్లు పోలీసు వారికి సమాచారం అందిందని తెలిపారు. ఈ దొంగల ముఠా తాళం వేసి ఉన్న ఇండ్లలో దొంగతనాలకు పాల్పడుతున్నారని తెలిపారు. పోలీసు శాఖ తరపున రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీని ముమ్మరం చేస్తున్నామన్నారు. ఈ విషయంలో జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు పలు సూచనలు చేశారు. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇండ్ల పరిసర ప్రాంతాల్లో నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు.మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని మీ ఇంటి దగ్గర గల మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్ళకు చెప్పడం మంచిదన్నారు. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదని సూచించారు. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం అన్నారు. ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను తమ వెంట తీసుకెళ్లాలి. బ్యాగుల్లో బంగారు నగలు, డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు తమ దగ్గరే పెట్టుకోవాలని సూచించారు. ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభమని తెలిపారు. ఇండ్లలో, కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మన జిల్లాలోని సింగరేణి, కేటిపిఎస్, నవభారత్, ఐటీసీ, బిటిపిఎస్ మరియు ఇతర ప్రభుత్వ మరియు ప్రైవేటు కంపెనీల యాజమాన్యాలు తమ ఉద్యోగుల నివాస కాలనీలలో, గేటెడ్ కమ్యూనిటీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని, పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసుకోవాలని సూచించారు. అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై జిల్లా కమాండ్ కొంట్రోల్ నంబరు 8712682128 నకు గానీ, డయల్ 100 నకు గానీ ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి

**- ఐటీడీఏ పిఓ బి.రాహుల్**





**భద్రాచలం, మన భద్రాద్రి బ్యూరో, ఆగస్టు 11**
గిరిజన దర్బార్లో వివిధ సమస్యల గురించి అర్జీలు పెట్టుకునే దరఖాస్తు దారులకు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం నాడు ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత యూనిట్ అధికారులకు పంపుతూ అర్హులైన దరఖాస్తుదారులకు వారు కోరిన సంక్షేమ పథకాలు అందించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు.

ఎక్కువ శాతం గిరిజనులు పోడు భూముల సమస్యల కొరకు, పోడు పట్టాలలో పేర్లు మార్పు కొరకు, రైతుబంధు రుణాల కొరకు, నూతనంగా ఇసుక సొసైటీలు ఏర్పాటు కొరకు, ఎల్ టి ఆర్ భూ సమస్యలు పరిష్కరించుట కొరకు, వ్యక్తిగత సమస్యలు అలాగే స్వయం ఉపాధి పథకాల ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి రుణాలు అందించుట కొరకు, వ్యక్తిగత శిక్షణలు ఇప్పించుట కొరకు, సౌర విద్యుత్ ద్వారా కరెంటు బోర్లు ఇప్పించుట కొరకు, గురుకులం కళాశాల పాఠశాలల్లో అడ్మిషన్లు ఇప్పించుట కొరకు, ఒంటరి మహిళ, వితంతు మహిళ పెన్షన్ తో పాటు కల్యాణ లక్ష్మి ప్రోత్సహకాలు ఇప్పించుట కొరకు, గురుకులం, ఆశ్రమ పాఠశాలల్లో సిఆర్టి ఉద్యోగం ఇప్పించుట కొరకు, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, పై చదువులు చదవడానికి ఆర్థిక భృతి కల్పించుట కొరకు మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు గిరిజనులు దరఖాస్తుల పెట్టుకున్నారని, కొన్ని సమస్యలను ఫోన్ ద్వారా సంబంధిత మండల అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరిగిందని, మిగతా దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసి విడతల వారీగా అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వ పథకాలు అందించడానికి కృషి చేసే విధంగా యూనిట్ అధికారులకు ఆదేశించడం జరిగిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ హరీష్, ఏడిఎంహెచ్వో సైదులు, ఏవో సున్నం రాంబాబు, ఎస్ ఓ భాస్కర్, ఏపీవో పవర్ వేణు, డి టి ఆర్ ఓ ఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, పివిటిజి అధికారి రాజారావు, డిఎస్ఓ ప్రభాకర్ రావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూయ, ఇతర విభాగాల సిబ్బంది నాగేందర్, ప్రమీల బాయ్, నాగేశ్వరరావు, మోహన్, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# నేడు సీఎం సహాయనిధికి చెక్కుల పంపిణీ కార్యక్రమం



**టేకులపల్లి, మన భద్రాద్రి న్యూస్, ఆగస్టు 11**
ఈ రోజు ఉదయం 9 గంటలకు టేకులపల్లి కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం నందు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కార్యక్రమం ఉంటుందని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొని లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేస్తారని, టేకులపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సకాలంలో హాజరై కార్యక్రమాలు విజయవంతం చేయవలసిందిగా కాంగ్రెస్ పార్టీ కమిటీ వారు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# ఎటపాక రహదారిలో టిప్పర్ ఇరుక్కుని భారీగా ట్రాఫిక్ జామ్

**- జేసీబీతో మరమ్మతులు చేసిన డా. జమాల్ ఖాన్**
**- వైద్యంలోనే కాదు సాయంలోనూ ముందుంటున్న జమాల్ ఖాన్**

**దుమ్ముగూడెం, మన భద్రాద్రి బ్యూరో, ఆగస్టు 11**
జమాల్ ఖాన్ భద్రాచలం నియోజకవర్గంతో పాటు రెండు తెలుగు రాష్ట్రల్లో ఈ పేరు తెలియని వారు ఉండరు. కరోనా సమయంలో ఎంతోమంది పేదలకు తన వైద్యంతో అండగా నిలిచారు. అటు వైద్యం లోనే కాదు సహాయం అందించడంలో ముందున్నారు. ఇటీవల భారీ వర్షాల కారణంగా తురుబాక గ్రామంలోని బ్రిడ్జి కూలిపోవడంతో నూతన బ్రిడ్జిని నిర్మిస్తున్నారు. దీంతో ప్రయాణికుల సౌకర్యార్థం పక్కనుండి డైవర్షన్ రోడ్డు వేయడం జరిగింది. సోమవారం భద్రాచలం నుండి చర్లకు వెళ్లే ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలలో భద్రాచలం నుండి గౌరవరంకు మెటల్ లోడుతో వెళ్తున్న టిప్పర్ అదుపుతప్పి గోతిలో పడిపోవడంతో వాహనాల రాకపోకలు స్తంభించిపోయాయి. గంటల కొలది వ్యవధి కావడంతో రెండు వైపులా భారీ వాహనాలు, ఆర్టిసి బస్సులు, ప్రైవేటు వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న జేకేసిటీ ట్రస్ట్ చైర్మన్ ఎండి జమాల్ ఖాన్ వెంటనే ట్రాఫిక్ వద్దకు వెళ్లి జరిగిన సంఘటనను తెలుసుకొని వెంటనే జెసిబి తెప్పించి, గోతులను పూడ్చి, రహదారి సౌకర్యాన్ని కల్పించడంతో ఇరువైపులా వాహనాల రవాణా క్లియర్ చేశారు. ఇది గమనించిన ఎటపాక పోలీసు సిబ్బంది వాహనాలను అదుపు చేస్తూ భారీ వాహనాలను నియంత్రిస్తూ ట్రాఫిక్ సమస్యను పరిష్కరించారు. టిప్పర్ డ్రైవర్ అనారోగ్యం వలన జ్వర పీడితుడు కావడంతో ఈ ఘటన జరిగిందని తెలియడంతో డ్రైవర్ను తన ఆసుపత్రికి తీసుకువెళ్లి ఆహారం ఇచ్చి చికిత్సలు కూడా జమాల్ ఖాన్ నిర్వహించారు. భారీ స్థాయిలో చర్ల వైపు నుండి ఎటపాక మండలం మీదుగా తెలంగాణ వైపుకు వెళుతున్న ఇసుక లారీల తాకిడికి రోడ్డు ధ్వంసం అయింది. గతంలో స్థానికులు కూడా భారీ స్థాయిలో రాత్రి పగలు తరలి వెళ్తున్న ఇసుక వాహనాల వలన దుమ్ము, ధూళితో వాహనదారులు, గ్రామస్తులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన కూడా చేపట్టడం జరిగింది. జమాల్ ఖాన్ సహాయంతో ఈరోజు సమస్య పరిష్కారం కావడంతో స్థానికులు, వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెకేసి ట్రస్ట్ సభ్యులు నటరాజ్, అజీజ్, జావీద్, షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.





# పాఠశాలల్లోని చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలను అందించాలి

**- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్**





**భద్రాచలం, మన భద్రాద్రి బ్యూరో, ఆగస్టు 11**

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్ని పాఠశాలల్లోని చిన్నారులకు మరియు 01 నుండి 19 సంవత్సరాల వయసు గల వారందరికీ నులి పురుగులను నివారించే ఆల్బెండజోల్ మాత్రలను తప్పనిసరిగా అందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం నాడు భద్రాచలం పట్టణంలోని నన్నపనేని జిల్లా పరిషత్ పాఠశాలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరపున ఏర్పాటు చేసిన జాతీయ నులి పురుగుల నిర్మూలన కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బిసి మరియు గిరిజన ఆశ్రమ పాఠశాలలు మరియు వసతి గృహాలలో చదువుతున్న ప్రతి విద్యార్థిని, విద్యార్థులకు మాత్రలు వేసుకునేలా వైద్యశాఖ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఈ మాత్రల ద్వారా పిల్లల్లో రక్తహీనత, బుద్ధిమాంద్యత, చదువుల పట్ల ఏకాగ్రత పెంపొందుతుందన్నారు. విద్యాశాఖ, ఏఎన్ఎం, అంగన్వాడీలు సమన్వయంగా పనిచేసి ప్రతి ఒక్కరిని విడిచిపెట్టకుండా మాత్రలను అందివ్వాలి అన్నారు. ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, అంగన్వాడి పిల్లలకు తప్పనిసరిగా మాత్రలు అందించాలన్నారు. పిల్లలు భోజనం చేసిన తర్వాతనే ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది మరియు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు వారి పరిధిలోని గ్రామాలలోనీ ప్రజలకు మరియు పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు కడుపులో నులిపురుగులు పెరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించాలని, విద్యార్థినీ విద్యార్థులు గోర్లు శుభ్రంగా ఉండేలా చూసుకొని చిన్నవిగా పెంచుకోవాలని, ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉన్న మంచినీటిని తాగాలని, బజార్లలో దొరికే తినుబండారాల జోలికి వెళ్లకూడదని, మనము తినే ఆహార పదార్థాలపై ఎప్పుడు మూతలు పెట్టి ఉంచాలని, పండ్లు మరియు కూరగాయలు శుభ్రమైన నీటితో కడగాలని, భోజనం చేసేముందు మరియు మరుగుదొడ్డికి వెళ్లి వచ్చిన తర్వాత శుభ్రంగా చేతులు కడుకోవాలని, బహిరంగంగా మలవిసర్జన చేయకూడదని, బయటికి వెళ్ళేటప్పుడు తప్పనిసరిగా పాదరక్షలు ధరించాలని మరియు పరిసరాలు శుభ్రంగా ఉంచుకునే విధంగా ప్రజలకు పిల్లలకు తెలియజేయాలని అన్నారు.

ఈరోజు 11వ తేదీన మాత్రలు తీసుకొని వారికి 18వ తేదీన మాప్ ఆఫ్ డే నిర్వహించి మాత్రలు అందించాలన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలలో చదువుతున్న విద్యార్థులకు కూడా మాత్రలు అందేలా చూడాలని అన్నారు. అనంతరం చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు వేసి ఎప్పుడు పరిశుభ్రతను పాటించాలని చిన్నారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు వైద్య శాఖ అధికారి డాక్టర్ సైదులు, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చైతన్య,వైద్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చదువుతో పాటు ఆరోగ్యం కూడా అత్యంత ముఖ్యం

- **జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**
- **నులిపురుగుల నివారణ మాత్రల వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావు**
- **కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



**కొత్తగూడెం, మన భద్రాద్రి బ్యూరో, ఆగస్టు 11**

విద్యార్థుల విద్యా ప్రగతికి శారీరక, మానసిక ఆరోగ్యం కీలకమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. అంతర్జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా, సోమవారం పాల్వంచ బొల్లారిగూడెం మైనారిటీ పాఠశాలలో నిర్వహించిన జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమమునకు స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటేనే చదువులో పూర్తి స్థాయి దృష్టి పెట్టగలరని, అందుకే నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం ప్రాధాన్యత వహిస్తోందని తెలిపారు. నులిపురుగులు శరీరంలో ఉండటం వలన పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత, ఆకలి తగ్గడం, అలసట, కడుపు నొప్పి, వికారం, విరోచనాలు, బరువు తగ్గడం వంటి అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని, ఇవి వారి శారీరక ఎదుగుదల, చదువులో ఏకాగ్రత, మానసిక అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతాయని వివరించారు. ఈ సమస్యలను నివారించడానికి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంను ప్రతి సంవత్సరం విజయవంతంగా నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఆల్బెండజోల్ మాత్రలు నులిపురుగులను పూర్తిగా నిర్మూలించడంలో, రోగ నిరోధక శక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.జిల్లా వ్యాప్తంగా 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల 3,36,136 మంది పిల్లలు మరియు యువతకు ఈ మాత్రలు అందించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి వైద్య ఆరోగ్య శాఖతో పాటు అన్ని సంబంధిత ప్రభుత్వ శాఖలు, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రతి పాఠశాల, వసతి గృహం, అంగన్వాడీ కేంద్రం, కళాశాలలో ఈ మాత్రలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ం- **కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ..** నులిపురుగుల నివారణ మాత్రల వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు రాకపోవడంతో పాటు, ఎలాంటి అపోహలు పెట్టుకోకూడదని ప్రజలకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు. మధ్యాహ్న భోజనం అనంతరం మాత్రలు ఇవ్వాలని, 1%-%2 సంవత్సరాల వయసు పిల్లలకు సగం మాత్ర, 2%-%19 సంవత్సరాల వారికి పూర్తి మాత్ర నమిలి మింగేలా చేయాలని సూచించారు.

ఆగస్టు 18 వరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 19 ఏళ్ల లోపు ప్రతి ఒక్కరికి మాత్రలు అందించడానికి సంబంధిత శాఖలు సమన్వయంతో కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు. నులిపురుగులు పిల్లల ఆరోగ్యాన్ని దెబ్బతీసే ప్రధాన కారణమని, వాటి నివారణ ద్వారా పిల్లలు ఆరోగ్యవంతంగా, చదువులో ప్రతిభ కనబరుస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జయలక్ష్మి, సిపిఓ సంజీవరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, బోధక సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ పద్ధతిలో ఓటర్లను తొలగించడాన్ని వ్యతిరేకించండి

**- సీపీఎం పార్టీ నిరసన**




**ఇల్లందు, మన భద్రాద్రి న్యూస్, ఆగస్టు 11**

బీహార్ రాష్ట్రంలో త్వరలో ఎన్నికల జరగబోతున్న నేపథ్యంలో ఆ రాష్ట్రంలో బిజెపి ఓటమి పాలవుతుందని ముందే తెలిసి అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఎన్నికల కమిషన్ తో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ అక్రమ పద్ధతిలో ఓటర్లను తొలగిస్తున్నారని, దీనిని వెంటనే నిలిపివేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబీ డిమాండ్ చేశారు. పట్టణంలో మార్కెట్ సెంటర్ లో సీపీఎం ఆధ్వర్యంలో అక్రమంగా ఓటర్ల తొలగింపు నిరసిస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పేరుతో స్వతంత్రంగా నడవాల్సిన ఎన్నికల కమిషన్ బిజెపితో కుమ్మక్కై అక్రమంగా 60 లక్షల పైగా ఓట్లను తొలగించారని దీనిలో ఎక్కువ శాతం మంది ముస్లిం ఓటర్లు ఉన్నారని రాబోయే ఎన్నికల్లో ఓడిపోతామని అక్కసుతో బిజెపి ఈ చర్యలకు తెగబడిందని ఈ చర్యలను ప్రజతంత్రవాదులు, మేధావులు ఖండించాలని ఉన్న ఓటర్లను తొలగిస్తూ దొంగ ఓటర్లను సృష్టిస్తున్నారని ఈ చర్యలను నిలిపివేయాలని పార్లమెంటు ఎన్నికల్లో ఓట్లు వేసిన ఓటర్లు ఇప్పుడు ఎందుకు పనికిరాకుండా పోతున్నారని ప్రశ్నించారు. తొలగించిన ఓటర్లను మొత్తం ఓటర్ల జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ఆలేటి కిరణ్, తాళ్లూరి కృష్ణ, మన్నెం మోహన్ రావు, నాగరాజు, మహమూడ్, రాము, లక్ష్మణ్, ఎన్ శ్రీను, వజ్జ సురేష్ తదితరులు పాల్గొన్నారుద

# స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీకి రాజకీయ పార్టీలు సహకరించాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**




**కొత్తగూడెం, మన భద్రాద్రి బ్యూరో, ఆగస్టు 11**

స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీతో పాటు అవసరమైన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ డి వీణగోపాల్ తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలోనే కాకుండా అంతకు ముందుగా కూడా ఓటర్ల జాబితా సవరణలు, క్లైములు, అభ్యంతరాల పరిష్కారం మరియు అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, మార్పు వంటి అంశాలపై తగిన సలహాలు, సూచనలు తీసుకుని అందుకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని భారత ఎన్నికల సంఘం ఆదేశించిందన్నారు. ఆ మేరకు ప్రతినెలా గుర్తింపు పొందిన వివిధ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలను తీసుకుని ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రాజకీయ పార్టీ ప్రతినిధులు చురుగ్గా ఉండి వారి దృష్టికి వచ్చిన ఎన్నికల అంశాన్ని ఏమైనా ఉంటే వాటిని సమావేశంలో తెలియజేయాలన్నారు. ఓటర్ల జాబితాను ఎప్పటికప్పుడు సరిదిద్దడం వలన స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారవుతుందని అన్నారు. ప్రతి బిఎల్ఓ కు ఒక బూత్ స్థాయి ఏజెంట్ను తప్పనిసరిగా నియమించాలని, రాజకీయ పార్టీలు బూత్ లెవెల్ ఏజెంట్లను నిర్మించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ,ఎలక్షన్ సెల్ సూపర్డెంట్లు , ముజాహిద్, రంగ ప్రసాద్ , భారతీయ జనతా పార్టీ జనతా పార్టీ నోముల రమేష్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ లక్ష్మణ్ అగర్వాల్, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా అన్నవరపు సత్యనారాయణ, కమ్యూనిస్టు పార్టీ ఇండియా శ్రీనివాస్, ఆమ్ ఆఫ్ ది పార్టీ రాంబాబు, భారతీయ రాష్ట్ర సమితి పార్టీ అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.